కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 12 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 314 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 1018 పాయింట్లు ధమాల్
రూ.10 లక్షల కోట్లు ఆవిరి



2

## కుంభమేళాకు 140 ప్రత్యేక రైళ్లు

149 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్న ప్రత్యేక రైళ్లు



2

# కృత్రిమ మేధస్సుతో... కొత్త అవకాశాలు

## మానవాళి భవిష్యత్తు నిర్మాణంలో ఏఐది కీలకపాత్ర



- ఏఐ ఉషోదయాన్ని ప్రపంచం చవి చూస్తుంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఉద్యోగాలు ఊడిపోవు
- భారత్ విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం
- ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ అవసరం
- ప్రపంచ దేశాలన్నీ కలిసి రూపొందించాలి
- ఈ శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోంది
- ఏఐ యాక్షన్ సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడితో కలిసి సహ-సారథ్యం వహించిన ప్రధాని



అమెరికన్ వైస్ ప్రెసిడెంట్ జేడి వాన్స్ కుటుంబ సభ్యులతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైనారు. ఈ సందర్భంగా వారి కొడుకు వివేక్ బర్త్ డే వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. - న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్)

**ఏఐ నిర్వహణతో ముడిపడిన నైతిక నియమావళి, ఆ సాంకేతికతతో పొంచి ఉన్న ముప్పును ఎదుర్కోవడంపై సమాచారాన్ని ప్రపంచ దేశాలు ఇచ్చి పుచ్చుకోవాలి**

**ప్యారిస్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** కృత్రిమ మేధస్సుపై అంతర్జాతీయ స్థాయిలో విధివిధానాలు, ప్రమాణాల రూపకల్పన దిశగా ప్రపంచ దేశాలు ఉమ్మడి కృషి చేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఏఐ నిర్వహణతో ముడిపడిన నైతిక నియమావళి, ఆ సాంకేతికతతో పొంచి ఉన్న ముప్పులను ఎదుర్కోవడంపై విలువైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 'ఏఐ యాక్షన్ సదస్సు'కు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి సహ-సారథ్యం వహిస్తూ ప్రధాని మోదీ ప్రసంగించారు. 'ఏఐ' సాంకేతికతను ప్రత్యేకించి గ్లోబల్ సౌత్‌లో ఉన్న దేశాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా,

..మిగతా 2లో

## సీఎం రేవంత్‌తో మందకృష్ణ భేటీ

ఎస్సీ వర్గీకరణ నివేదికలో లోపాలున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళ వారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

## మైనారిటీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదు

కవితకు ఉనికిని చాటుకోవడానికి ఏదో ఒక నినాదం కావాలి
మంచి చేయండి చేతగాకపోతే మూసుకుని కూర్చోండి
ముందు కులగణనలో పాల్గొనండి
కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం

**కరీంనగర్ ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళ వారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముందు మీరు కులగణనలో పాల్గొని, అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం

..మిగతా 2లో



## ఈ జన్మలో ఇక రాజకీయాల్లోకి రాను



నా ఆశయాలు లక్ష్యాలను పవన్ నెరవేరుస్తాడు
మెగాస్టార్ చిరంజీవి ప్రకటన

**హైదరాబాద్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా ఉంటానని 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ప్రకటించారు. ఇకపై కళామతల్లి సేవలోనే గడిపేస్తానని తెలిపారు. రాజకీయ పెద్దలను కలిసేది పాలిటిక్స్ కోసమేనంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ తాను సినీ రంగానికి అవసరమైన సహకారం కోసమే కలుస్తున్నానని స్పష్టం చేశారు. తన లక్ష్యాలు, సేవాభావాన్ని పవన్ కళ్యాణ్ నెరవేరుస్తారని చిరంజీవి వెల్లడించారు.

## వనరులు అధికారులు అవే.. వృద్ధిలో వ్యత్యాసం రావాలి

ఫైళ్ల పరిష్కారంలో వేగం పెరగాలి
ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి
సచివాలయంలో మంత్రులు అధికారులతో బాబు సమావేశం




2

## కుంభమేళా నుండి తిరిగొస్తూ... ఎనిమిది మంది హైదరాబాద్ వాసుల మృతి



**జబల్‌పూర్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహెూరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి

..మిగతా 2లో

## రంగరాజన్‌ను పరామర్శించిన శ్రీధర్ బాబు

**రంగారెడ్డి ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. దేవాలయం వద్ద భద్రత పెంచాలని ఆదేశించినట్లు చెప్పారు. మంత్రితో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ నాయకుడు వి హనుమంతరావు ఉన్నారు.



### ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తాం

గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్
32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

2



2

## డిమాండ్ మేరకు అందుబాటులోకి

అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధం
రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు
1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు: భట్టి విక్రమార్క

## ఇసుక అక్రమ రవాణాపై సీఎస్ సమీక్ష



**హైదరాబాద్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల

..మిగతా 2లో



## బర్డ్‌ఫ్లూతో వేలాది కోళ్ల దుర్మరణం

తెలంగాణకు ఆంధ్రా కోళ్ల రవాణాపై నిషేధం
సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు

2



## భారీ నష్టాల్లో
# స్టాక్ మార్కెట్లు
### సెన్సెక్స్ 1018 పాయింట్లు ధమాల్
### రూ.10 లక్షల కోట్లు ఆవిరి

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న దుందుడుకు నిర్ణయాలు భారత్ సహా పలు దేశాల్లోని స్టాక్ మార్కెట్లను ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. షాంఘై, జపాన్, థాయ్‌లాండ్, ఇండోనేషియా స్టాక్ మార్కెట్లు సైతం నష్టాలను చవిచూశాయి. భారత స్టాక్ మార్కెట్ సూచీలూ డౌన్ అయ్యాయి. ఒకానొక దశలో బీఎస్ఈ సెన్సెక్స్ 1000కిపైగా పాయింట్లు నష్టపోయింది. చివరకు 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ తప్ప మిగతా షేర్లన్నీ నష్టపోయాయి. ఇందులో ఎక్కువగా నష్టపోయిన బ్లూ చిప్ కంపెనీల్లో పవర్ గ్రిడ్, జొమాటో, టాటా మోటార్స్, అల్ట్రా టెక్ సిమెంట్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్ ఉన్నాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.10 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది.

### వాహన రంగ షేర్లపై ట్రంప్ ప్రభావం

ఎన్ఎస్ఈ నిఫ్టీ 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 వద్ద ముగిసింది. నిఫ్టీ ఒకానొక దశలో 23వేల పాయింట్ల దిగువకు చేరింది. స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాలు భారీగా జరిగాయి. వాహనాల తయారీకి స్టీల్, అల్యూమినియం తప్పక అవసరం. వాటి దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో వాహన రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

### పతనానికి కారణాలు

స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

తమపై సుంకాలు వేస్తున్న దేశాలపై త్వరలో ప్రతీకార సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు

భారత ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10వతేదీన కూడా రూ.2,463 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

భారత రూపాయి మరింత బలహీన పడుతోంది. ఈ కారణంతో విదేశీ మదుపర్లు భారత ఈక్విటీ మార్కెట్‌లో అమ్మకాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

భారత్‌లో కంపెనీల మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు పెద్దగా మెప్పించలేదు. దీంతో సాధారణంగా స్టాక్ మార్కెట్లు నెగెటివ్‌గా స్పందించాయి

లాభపడిన షేర్లు : అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.56 శాతం), గ్రాసిమ్ (0.83 శాతం), ట్రెంట్ (0.46 శాతం), హిండాల్కో (0.11 శాతం), భారతీ ఎయిర్‌టెల్ (0.10 శాతం). లాభపడిన ఇతర కంపెనీల్లో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, ఐటీసీ ఉన్నాయి.

నష్టపోయిన షేర్లు : ఐచర్ మోటార్స్ (6.67 శాతం), అపోలో హాస్పిటల్ (6.55 శాతం), శ్రీరాం ఫైనాన్స్ ( 3.71 శాతం), కోల్ ఇండియా ( 3.04 శాతం), హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ (2.99 శాతం), భారత్ ఎలక్ట్రానిక్స్ (2.93 శాతం)ం

## బర్డ్‌ఫ్లూతో వేలాది
# కోళ్ల దుర్మరణం
### తెలంగాణకు ఆంధ్రా కోళ్ల రవాణాపై నిషేధం
### సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు

**సూర్యాపేట ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతున్నాయి. మరీ ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కోళ్లు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజమానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మైనారిటీలను ఇప్పుడు కొత్తగా
# బీసీల్లో చేర్చలేదు

మొదటి పేజీ తరువాయి...

జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్త శుద్ధి ఉందా, చేతగాకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని, సూచనలు, సలహాలు ఇస్తే తీసు కుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని, మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే, బీసీ సమాజం బాధపడిరదని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ, ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# కృత్రిమ మేధస్సుతో కొత్త అవకాశాలు

మొదటి పేజీ తరువాయి...




సాంకేతికంగా, నైపుణ్యాలు ఇంధన వనరుల పరంగా వెనుకంజలో ఉన్న ఆయా దేశాలకు దన్నుగా నిలవాలని భారత ప్రధాని కోరారు.

'మేం (భారత్) సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను మా దేశంలోని స్టార్టప్‌లు, పరిశోధకులకు చౌక ధరకు అందిస్తాం. మా దగ్గర ఉన్న విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందరితో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం' అని మోదీ వెల్లడించారు.

### ఓపెన్ సోర్స్ ఏ ఐ వ్యవస్థలు కావాలి

మానవజాతి భవిష్యత్ నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మోదీ. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏఐ ఉషోదయాన్ని కళ్లారా చూస్తోందని పేర్కొన్నారు. ఈ శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోందని కితాబిచ్చారు. 'మిగతా సాంకేతికతల కంటే ఏఐ భిన్నమైంది. అనూహ్య వేగంతో ఇది వికసిస్తోంది. వేగంగా దీన్ని అందరూ అందిపుచ్చుకుంటున్నారు. దేశాల సరిహద్దులతో సంబంధం లేకుండా దీని వినియోగం జరుగుతోందని మోదీ తెలిపారు. ఏఐ వల్ల రాజకీయ, ఆర్థిక, భద్రత, సామాజిక రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ప్రధాని చెప్పారు.

'ప్రపంచ ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల పురోగతికి ఏఐ తోడ్పడుతుంది. ఇందుకోసం ప్రపంచ దేశాలు నిపుణులను, వనరులను సమకూర్చుకోవాలి. దేశాలన్నీ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని మోదీ పేర్కొన్నారు. ఏఐ వల్ల సైబర్ సెక్యూరిటీకి విఘాతం కలగకుండా, తప్పుడు సమాచార వ్యాప్తి జరగకుండా, డీప్ ఫేక్స్‌ను పర్యవేక్షించేలా యంత్రాంగాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

### ఉద్యోగాలు పోతాయన్న భయం వద్దు

'ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన అక్కర్లేదు. సాంకేతికత వల్ల పనిచేసే తీరులో మార్పు వస్తుంది. కొత్త రకం ఉద్యోగాలు ఏర్పడతాయి. అంతే తప్ప పనిని కోల్పోవడం అనేది జరగదని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. ఏఐతో నడవనున్న భవిష్యత్తుకు అనుగుణంగా ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడంపై ప్రపంచ దేశాలు శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు ప్యారిస్ నగరంలోని విమానాశ్రయంలో భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ సాయుధ దళాల శాఖ మంత్రి సెబాస్టియన్ లీకోర్ను స్వాగతం పలికారు. ప్రవాస భారతీయులు సైతం అక్కడికి చేరుకుని మోదీకి ఆప్యాయపూర్వక అభివాదాలు చేశారు.

## కుంభమేళా నుండి తిరిగొస్తూ...
# ఎనిమిది మంది హైదరాబాద్ వాసుల మృతి



ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

### సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఇసుక అక్రమ రవాణాపై సిఎస్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ-ూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. -ూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తాం
### గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్
### 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్ ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడిరచారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# డిమాండ్ మేరకు అందుబాటులోకి

**హైదరాబాద్ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో %ంజూ-ఎశ్రీ% పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు.

బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని



డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.



## కుంభమేళాకు
# 140 ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామనికుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడిరచారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

## వనరులు అధికారులు అవే..
# వృద్ధిలో వ్యత్యాసం రావాలి

**అమరావతి ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** సంపద సృష్టించి పేదలకు పంచాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతప త్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికారమిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే అధికారులూ వాళ్లే కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు.

# జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.





నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 75 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో ఎస్ఐ ఎండి నవీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


–నారాయణపేట, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):

## ముగిసిన ఆదర్శ ఫార్మసిస్టుల నైపుణ్యాల శిక్షణ



**గోకవరం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఫార్మసిస్టులకు నైపుణ్యాలను పెంపొందించేందుకు లైఫ్ సైన్స్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా తరగతులు ముగిసినవని డా. త్రినాధరావు తెలిపారు. ఎస్ పి ఓ సి సుజిని మాట్లాడుతూ నేడు స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్య తరగతుల పరీక్షా ఫలితాలు విడుదలైనవని ఆదర్శలో పాల్గొన్న ఫార్మసిస్టులు 92 శాతం ఫార్మసిస్టులు ఉత్తీర్ణత జరిగిందని తెలియజేశారు. ట్రైనర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 92 శాతం ఫార్మసిస్టులు నైపుణ్య తరగతిలో ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన ఫార్మసిస్టులను చైర్మన్ కనకరాజు సెక్రటరీ నాగమణి డైరెక్టర్ ఏ.సంతోష్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అధ్యాపక బృందం కామేష్ పవన్ కుందరాజు సంకీర్తన ఆదర్శ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈనెల 13 నుండి వారం పాటు కబడ్డీ పోటీలు



**గోకవరం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా ఈనెల 13వ తేదీ నుంచి 19 తేదీ వరకు వారం రోజుల పాటు స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. జగ్గంపేట, రాజనగరం రంపచోడవరం మూడు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు 50 టీంమ్ లు రిజిస్ట్రేషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు ఈ కబడ్డీ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. పోటీలు అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25 వేల రూపాయలు, రెండవ బహుమతి 20 వేలు, మూడోవ బహుమతి 15 వేలు, నాలుగవ బహుమతి 10వేలరూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో ఇసుకాసురులపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ జిల్లా అధికారులను అదేశించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాపై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం జరుగుతుంది. అని అన్నారు. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు.




శ్రీశైలం దేవస్థానంలో శాశ్వత అన్నప్రసాద పథకానికి లక్షా 16 వేల విరాళంను శ్రీ కె.బృందం, సింధునూరు, కర్ణాటక వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు ఎం.మల్లికార్జునకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

–శ్రీ శైలం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):

# త్వరలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం

- గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్ హామీ
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పర్యటించారు. ప్రస్తుతం కొనసాగుతున్న గ్రంథాలయ భవనాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. ముస్తాబాద్ నుండి ఎంత మంది ఆర్థిక స్తోమత లేని నిరుద్యోగులు ప్రతినిత్యం ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం జిల్లా కేంద్రానికి వెళ్లి చదువుకోవడం జరుగుతుందని, కావున పక్క భవనంతో పాటు స్టడీ మెటీరియల్ కూడా అందుబాటులో ఉండే విధంగా జ్వరం తీసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు గ్రంధాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ గ్రంధాలయానికి పక్కా నూతన భవనాన్ని వీలైనంత తొందరగా నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడున్న భవనంలో గ్రంథాలయానికి ఎలాంటి వసతులు లేకపోవడంతో ప్రతిరోజు వచ్చే పాఠకులు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే విషయం తెలిసి తాత్కాలికంగా గ్రామ పంచాయతీలోని రీడింగ్ రూమ్ ని గ్రంథాలయంగా చేస్తే బాగుంటుందన్నారు. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ఈవో రమేష్ సంబంధిత అధికారులను కోరడం జరిగిందన్నారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




**వరంగల్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రామప్ప జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుకలు సయోనర పేరుతో డిఫెన్స్ అకాడమీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఐలి కర్ణాకర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జరిగిన అనుభవాలను మరొక్కసారి విద్యార్థులకు గుర్తు చేస్తూ, ప్రతీ విద్యార్థి లోను దివ్యత్వం గర్భితమై ఉంటుందని దానిని గుర్తించి ప్రతీ విద్యార్థి ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని చదువు మీద దృష్టి పెట్టాలని, అటు తల్లిదండ్రులకు, ఇటు కళాశాల కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు పలు సూచనలు చేసారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది అని మరొకసారి గుర్తు చేశారు. విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మల్యాల వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్, జోనల్ మేనేజర్ పూర్ణచందర్, టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్, అడ్మిన్ ఆఫీసర్ సతీష్, అధ్యాపక బృందం నుండి రవి కుమార్, చలపతి, విజయ్, మధు, అశోక్, చిరంజీవి, రాజు తోటి అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు దాదాపు వేయి మందికి పైగా పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన వివిధ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ఆరు గ్యారంటీల అమల కోసం ఛలో హైదరాబాద్

### న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు




**కారేపల్లి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20న హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మాదారం గ్రామ పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాష్, కోయిల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 వాగ్దానాలను ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా అమలు పరచటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ రైతుల ఖాతాలో వేస్తామన్న రైతుబంధు పోడు భూములన్నిటికీ పట్టాలు ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, ప్రతి మహిళా ఖాతాలో 2,500 రూపాయలు నిరుద్యోగ భృతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, పెన్షన్లు వివిధ రకాల పెన్షన్లు పంటలకు గిట్టుబాటు ధర వ్యవసాయ కూలీలకు ఆటో కార్మికులకు ఏటా 12 వేల రూపాయలు, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వివిధ రకాల ఆరు గ్యారంటీలు 420 వాగ్దానాలు చేసి అందరికీ అందిస్తామని చెప్పి అరచేతిలో స్వర్గం చూపించిందని ఆగ్రహం వ్యక్తపరిచారు. అన్ని వర్గాల ప్రజలందరినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వీరి కపట నీతిని ప్రజలందరూ అర్థం చేసుకొని తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరుతూ వీటి అమలు కోసం ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభకు ఇంటికొకరు చొప్పున కదిలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కావేటి నాగేశ్వరరావు గడ్డం ఎంకన్న కుర్ర శ్రీనివాస్ బి వీరు ఎర్రయ్య నరసింహారావు నరేష్ గోవిందు తావూరియా అంజి సతీష్ శివయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ఇంటికి తాళం

- దిక్కుతోచని స్థితిలో మహిళ కుటుంబం
- న్యాయం జరగకపోతే ఆత్మహత్యలే శరణం అంటున్న కుటుంబ సభ్యులు



**ఇల్లందు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సత్యనారాయణపురం 24 ఏరియాలో ఉన్న ఇంటిని లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ నివాసరాలైన వ్యక్తి వద్ద నెహ్రూ నగర్ కు చెందిన అమృతం భవాని, 2023వ సంవత్సరంలో 8 లక్షలకు ఇల్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాల తరువాత ఇల్లు అమ్మిన వ్యక్తి ఆకస్మాత్తుగా ఇంటికి వచ్చి మమ్మల్ని దుర్భాషలాడుతూ మా తల్లిని నన్ను బయటికి గెంటేసి ఇంటి తాళం వేసుకొని వెళ్లి పోయారంటూ భవాని ఆరోపించారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నాపై దౌర్జన్యానికి దిగుతూ నా ఇంటిని కాజేసే విషయంలో ఎలక్ట్రానిక్ మీడియా లో కెమెరా మ్యాన్ గా కొనసాగుతున్న ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నారని. ఇతనితో పాటు కొందరు అనేక విధాలుగా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమైంది. కష్టించి కొనుగోలు చేసిన ఇంట్లో ఉండనివ్వకుండా, నాకు కాకుండా చేసే వారి పేర్లు రాసి తనువు చాలిస్తానంటూ భావిద్వేగానికి లోనయ్యింది. పెద్దమనుషుల సమక్షంలో లిఖితపూర్వకంగా కొనుగోలు చేసిన ఇంటి పత్రాలను, సాక్షులగా వ్యవహరించిన వారి స్టేట్మెంట్ ను తీసుకొని తగు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ విద్యార్థులకు భగవద్గీత అందజేత




**ధర్మపురి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్.జాతీయ స్కాలర్షిప్ కు ధర్మారం మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించి, భగవద్గీతలను బహుకరించి, స్వీట్లు పంచారు. ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఐ.మధుప్రియ, ఎం.శక్తిస్వరూప్, ఎ.సహస్ర, పి.జయసింహ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ లకు ఎంపికైన సందర్భంగా ఆలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం వారు విద్యార్థులను ఘనంగా సన్మానించి సనాతన ధర్మ ప్రచారకర్త ఇప్పలపల్లి సురేందర్ భగవద్గీతలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, విశిష్ట అతిథులు సనాతన ధర్మ ప్రచారకర్త ఇప్పలపల్లి సురేందర్, అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ప్రిన్సిపాల్ ఈ రవేణి రాజ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూతురి వివాహ వేడుక వాయిదా



**ఉప్పల్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వదిన బండారి పద్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన కారణంగా ఈ నెల 15 శనివారం జరగాల్సిన ఆయన కూతురు వివాహాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఇంటిల్లిపాది విషాదంలో ఉన్నారని, వివాహం తేదీ త్వరలో ప్రకటిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు.

## బీర్ ధరల పెంపును స్వాగతించిన బ్రూవర్స్ అసోసియేషన్

### పెండింగ్ బకాయిల సమస్యను పరిష్కరించాలని సీఎంకు విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో బీర్ పరిశ్రమకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ధరల పెరుగుదల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బిఎఐ) బిఎఐ డైరెక్టర్ జనరల్ వినోద్ గిరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని, బీర్ పరిశ్రమకు చెందిన పాత బకాయిల సమస్యను పరిష్కరించాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత జూలైలో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ కమిటీ సిఫారసులకు అనుగుణంగా బీరు సరఫరాదారుల ధరలను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక వంటి పెట్టుబడి అనుకూల రాష్ట్రాలు చేసే విధంగా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను వారు కోరుకున్న విధంగా ప్రభుత్వం అనుమతించాలని కోరారు.

## బహిరంగ మద్యపానం నిషేధం

### హెచ్చరిక బోర్డులు పెట్టిన పోలీసులు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి రూరల్ మండలం, పుల్లారెడ్డి కండ్రిగ గ్రామ పరిసరాల యందు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న మందు బాబులను హెచ్చరిస్తూ, ఆ ప్రదేశంలో పారవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను, ఖాళీ మద్యం సీసాలను గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సేకరించి వాటిని తగుల పెట్టారు. అక్కడ ఎవరు మద్యం సేవించకూడదనే ఒక హెచ్చరిక బోర్డును పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి కండ్రిగ గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతి సెక్రటరీ, గ్రామ పెద్దలు, రూరల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి సరికాదు

### మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**మల్లాపూర్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు, మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు పేర్కొన్నారు. 30 మంది రామరాజ్య స్థాపన అనే సంస్థ ముసుగులో దౌర్జన్యం చేయడంతో పాటు, పరుష పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. రంగరాజన్ గతంలో ఓ దళితుడిని ఆధ్యాత్మిక గురువుగా తీర్చిదిద్ది అదే దేవాలయంలో అర్చకుడిగా నియమించడం, కుల అసమానతలు ఉండకూడదని ఆయన ఆకాంక్షించారని అన్నారు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, సమగ్ర దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చిన్నారిని పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గం జనసేన నేత ఉమాదేవి కుమారుడు అగ్ని ప్రమాదానికి గురికాగా విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారి స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. బాధితుడని పరామర్శించి, కుటుంబానికి భరోసానిచ్చారు. ఆయన వెంట ఉమ్మడి ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ దేగల రాము, జీలుగుమిల్లి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, జనసేన పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్, సంతోష్ నాయక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

*–చిలుకా నగర్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*

## బాధిత కుటుంబానికి మేమున్నామంటూ భరోసా



**కారేపల్లి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** గ్రామంలో పేద కుటుంబంలో ఏ సమస్య వచ్చినా మేమున్నామంటూ భరోసా కల్పించి అండగా ఉంటున్న గ్రామ యువ నాయకులకు పలువురు అభినందిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో అనేక పేద కుటుంబాలకు చేయూతనందించి గ్రామస్థుల మన్ననలు పొందుతున్నారు. కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ భూక్య విజయ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. గ్రామ యువ నాయకులు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణగా అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ భగవాన్ లాల్, బానోత్ బాలు నాయక్, గుగులోత్ బాబులాల్, బానోత్ భాస్కర్ నాయక్, మాలోత్ శోభన్ బాబు, జర్పుల జగన్ నాయక్, ఇస్లావత్ కృష్ణ నాయక్, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ కుమార్ నాయక్, మోహన్, చంటి, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవాలి

### కేటీఆర్ ను కలిసిన మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్



**కారేపల్లి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** హైదరాబాదులో ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైరా మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జి భానోత్ మదన్ లాల్ పాల్గొని నియోజకవర్గం పార్టీ అభివృద్ధి గురించి రానున్న స్థానిక ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వైరా నియోజవర్గంలో పార్టీ బలంగా ఉంది. రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవాలని మదన్ లాల్ ని కోరడం జరిగింది. నీకు ఏమైనా ఇబ్బంది ఉంటే డైరెక్ట్ గా నాకు ఫోన్ చేయాలని కేటీఆర్, మదన్ లాల్ ను కోరారు.

## అంగన్వాడిలో బాలింతలకు అవగాహన సదస్సు

### జిల్లా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ



**ధర్మపురి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం బొమ్మరెడ్డి పల్లిలో అంగన్వాడీ కేంద్రాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆడపిల్లల సంరక్షణ, ఉన్నత విద్య, మహిళల హక్కులు,బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరించారు. అంగన్ వాడి సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సేవలు,పిసి,పిఎన్డిటి చట్టం, సీనియర్ సిటిజన్స్ సేవలు, పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం,ఋతు క్రమం,సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బ్లాండిన, టీచర్లు బుచ్చమ్మ,కవిత,ఆశ వర్కర్ ఆర్. లలిత,ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు, మహిళలు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు బొర్లకుంట దీపక్ కుమార్.**

*–అంబర్ పేట్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*

# కుల గణనలో బీసీలకు అన్యాయం

### కుల గణన సర్వే మళ్ళీ నిర్వహించాలి

### బిజెపి నాయకుల నిరసన



**ముస్తాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు బిజెపి నాయకులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సౌళ్ళ క్రాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన లో బీసీలకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. గతంలో 51 శాతం ఉన్నటువంటి బిసిలు ప్రస్తుతం 46 శాతంగా ఎలా ఉంటారని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో ఒక కోటి 85 లక్షల పైచిలుకు బీసీలు ఉండగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కోటి 64 లక్షల మంది బీసీలు మాత్రమే ఎలా తగ్గుతారని వారు ప్రశ్నించారు. బీసీలను జనాభా ప్రాతిపదికన తక్కువగా చూపెట్టిందన్నారు. అలాగే ముస్లిం ఏరియాలో ఉన్నటువంటి బీసీల సంఖ్య పది శాతంగా చూపెడుతున్నారని అసలు ముస్లిం సామాజిక వర్గాల్లో ఉన్నటువంటి బీసీలు ఏంటని వినడానికి కూడా విడ్డూరంగా ఉందని వెల్లడించారు. పెళ్లిళ్లు, పిల్లలు అంటూ సంఖ్య పెరుగుతుంది కానీ ఎలా తక్కువ అవుతుందన్నారు. తక్కువగా చూపెట్టిన 21 లక్షల జనాభాను వెంటనే కుల గణనలో చేర్చాలని లేదంటే బీసీ సంఘాలన్నీ ఏకమై ఉద్యమిస్తాయని తెలిపారు. మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మళ్ళీ సరైన సర్వేను చేపట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, ఓబీసీ మండల అధ్యక్షులు వెంకన్న, మహేందర్, శ్రీనివాసరావు, కార్తీక్ రెడ్డి, కృష్ణ గౌడ్, మహేష్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలు రాజకీయంగా ముందుకు రావాలి

### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



**తాండూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** బీసీ మహిళలు రాజకీయంగా ముందుకు రావాలని, సమాజంలో మహిళల పాత్ర కీలకమని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ వెల్లడించారు. తాండూరు నియోజకవర్గ బీసీ మహిళ అధ్యక్షురాలు కే.అనిత ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని విశాల్ మార్ట్ సమీపంలో బీసీ మహిళ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీ మహిళలు ఒంటింటికి పరిమితం కాకుండా రాజకీయపరంగా ఎదగాలని తెలిపారు. బీసీ మహిళలు రాజకీయంగా ఎదగడం వలన బీసీల హక్కులను పొందుతారని స్పష్టం చేశారు. బీసీ మహిళలు రాజకీయంగా ఎదగవలసిన ఆవశ్యకత ఉందని వివరించారు. బిసి మహిళలు ఐక్యతగా ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం నుండి, కేంద్ర ప్రభుత్వం నుండి బీసీలకు చెందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయని వెల్లడించారు. అదేవిధంగా బీసీల భవిష్యత్తు మెరుగుపడుతుందని గుర్తు చేశారు. కావున బిసి మహిళలందరూ సంఘటితంగా నిలిచి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పోరాడవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. బీసీ మహిళల మధ్య చిచ్చుపెట్టె ఇతర రాజకీయ నాయకులు వస్తారని, అటువంటి వారికి నమ్మి మోసపోవద్దని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు శుకూర్, జిల్లా మహిళా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు మధులత, శ్రీనివాస్ చారి, వివిధ మండలాల బీసీ మహిళా సంఘం అధ్యక్షులు, బీసీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం గ్రేటర్ కన్వీనర్ గా పాశికంటి మల్లేశం





**ఉప్పల్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గ్రేటర్ హైద్రాబాద్ కన్వీనర్ గా నియమితులైన సి.ఎస్.బ్రదర్స్ అధినేత పాశికంటి మల్లేశం దంపతులను మంగళవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్, ఉప్పల్ రామంతపూర్ నాచారం సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు దేవసాని బాలచందర్ మాట్లాడుతూ మన సంఘ ఐక్యత కోసం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలో ఉన్న పద్మశాలి కుల సంఘాలను సమన్వయం చేసుకుంటూ, కార్యక్రమాలను రూపొందించుకొని తరచుగా కలుసుకుంటూ ఉండాలని, ఏ చిన్న కార్యక్రమమైన సమూహంతో వెళ్లి మన ఐక్యతను, శక్తిని చాటాలని ఉప్పల్ ప్రాంతానికి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులైన వల్లకాటి రాజ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.సన్మాన గ్రహీత పాశికంటి మల్లేశం మాట్లాడుతూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ నా శక్తి మేరకు సంఘ శ్రేయస్సు కోసం పాటుపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ పద్మశాలి సంఘం సలహాదారులు నాగుల సురేష్, బోడ విద్యాసాగర్ పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్ సంఘ అధ్యక్షుడు సకినాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్, కోశాధికారి పెండెం నాగార్జున, గౌరవ సలహాదారులు గూడ శ్రీశైలం సుల్తాన్ జగన్నాధం భవానంద్, దుర్గా ప్రసాద్, పుట్ట బత్తిని నర్సింగ్ రావు సకినాల చందు పాము రాజేష్ కుమార్, రామంతపూర్ పెద్దలు నారాయణదాస, నాచారం సంఘ పెద్దలు సదానంద్ శేఖర్, బాలరాజు అఖిల్, హేమెన్దర్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా సన్మానించారు.

# దేవాలయ పునర్నిర్మాణానికి కిషన్ రెడ్డి హామీ

### ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిజెపి నేతల ధర్నా



**అంబర్ పేట్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** అంబర్ పేట చే నెంబర్ లోని పురాతన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం పునర్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బిజెపి నాయకులు రాంచందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ దేవాలయం వద్ద ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ అంబర్ పేట ఫ్లై ఓవర్ పనులు దాదాపు పూర్తి అవుతున్నాయని, అంతకుముందే శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్ నిర్మిస్తానని చెప్పిన కాంట్రాక్టర్ ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే దేవాలయ పునర్నిర్మాణ పనులను చేపట్టాలని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, మట్టి దిబ్బలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డిని ఫోన్ లో సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సౌజన్యంతో త్వరలో పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు వై.దామోదర్ నాయుడు, ఓబీసీ మోర్చా నాయకుడు బొమ్మరాజు ఈశ్వర్, బీజేవైఎం నాయకులు సునీల్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా స్పోర్ట్స్ పర్సన్ గణేష్, గట్ల రమేష్, ఆర్కే చందు, గోపాల్, దుంపల జ్ఞానేశ్వర్, శివసేన రాష్ట్ర నాయకుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన బిజెపి నేతలు



**మేడ్చల్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ దక్షయిని సామెత రామలింగేశ్వర స్వామి జాతర, శివ రాత్రి పండగను పురస్కరించుకొని ఆలయానికి వేలాదిగా తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం రైల్వే బ్రిడ్జి వద్ద పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని,రోడ్డును ప్రారంభించాలని తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు జల్లి శైలజ ఆధ్వర్యంలో రైల్వే బ్రిడ్జిని సందర్శించి రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ తో చర్చించి శివరాత్రి పండుగ రోజున శివాలయానికి వాహనాలు,భక్తులు వెళ్లె విధంగా సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్ సానుకూలంగా స్పందించి దారి కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీనియర్ నాయకులు డీ.వీ.కిషన్ రావు, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త,పాతూరి సుధాకర్ రెడ్డి,జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ వంజరి,లవంగ శ్రీకాంత్, చెర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,జకట ప్రేమ్ దాస్,రాగం అర్జున్, మామిల్ల నర్సింగ్ రావు, సదామని నరేందర్,బొజ్జ వంశీ రెడ్డి,మైసరి రాజు వంజరి, ధాత్రిక లక్ష్మణ్ వంజరి, ఈశ్వర్ కురుమ, మహేష్, ప్రణయ్, విశ్వజిత్, ఎన్.ఎస్.గౌడ్, డీ.సాయి, కిస్టాపూర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి బొమ్మగాని రమేష్ గాయాల పాలయ్యారు. అట్టి విషయం తెలిసిన వెంటనే ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్.రమేష్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు, ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు.

*–ఇల్లందు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*


## టిసిసి అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజుకు సన్మానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** గత 40 ఏళ్లుగా శాంతి, పర్యావరణ పరిరక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేకం, గుట్కా, పాన్ మసాలా సిగరెట్, క్యాన్సర్ నివారణ, క్షయ, కిడ్నీ, గుండె, జాతీయ సమైక్యత, మత సామరస్యం, యువజన విద్యార్థి సంక్షేమ అభివృద్ధికై కృషి చేస్తున్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.రాజనారాయణ ముదిరాజ్ సేవలు ఎనలేనివని ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ ములుగారం అన్నారు. ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్స్(అమెరికా) నుండి అవార్డు పొందినందుకు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, డా.శోభనాదేశ్ పాండే, తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు, డాక్టర్ రవితేజ, ఓయూ ప్రొఫెసర్లు, మేజర్ డాక్టర్ డి.జయసుధ, విద్యావేత్తలు డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, అమెరికాకు చెందిన ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త డా.అక్తర్ అలీ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** శ్రీశ్రీశ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దయతో ప్రజాలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దఅంబర్ పెట్ మున్సిపాలిటీ పరిదిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ భునిళా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ గ్రామ మజీ ఎంపీటీసీ భిమగౌని భాస్కర్ గౌడ్, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫారం



**అనంతగిరి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని కొత్త గోల్డ్ తండ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కంచే లేక ప్రమాదకరంగా మారింది.విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంగన్వాడి అదేవిధంగా పాఠశాలలో చదువుకునే చిన్న పిల్లలు తెలిసి తెలియని వయసులో ఆటలాడుతూ అటువైపుగా వెళితే ప్రాణాపాయంపొంచి ఉంటుందని భయందోళనకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అని ప్రజలు అంటున్నారు. ఏ నిమిషంలో అయినా ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నపటికీ విద్యుత్ శాఖ అధికారుల పట్టనట్టు ఉండడంపై ప్రజలు మండిపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ట్రాన్సపార్మర్ కు కంచెను ఏర్పాటు చెయ్యాలని ప్రజలు డిమాండ్ చేశారు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్ పాఠశాలకు పోతుగల్ గ్రామానికి చెందిన గీస ఎల్లం మైక్ సెట్ మౌత్ పీస్ నోట్ బుక్స్ పలకలు విద్యార్థులకు అందించారు. పాఠశాల తరపున ఎల్లం కు ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయుడు అంజయ్య, నిరోష ధన్యవాదాలు తెలిపారు**

*–ముస్తాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



అంబర్ పేట్ డివిజన్ ఓమర్ నగర్ లో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, స్థానిక బస్తీ ప్రజలు ముంతాజ్,జమీల్ ఖాన్, మహమ్మద్ రిజ్వాన్, ఇక్బాల్, పర్వేజ్, ఇమ్రాన్, ఆరిఫ్ అజీజ్, నేతలు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి





**అడ్డగూడూర్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని చౌలరామారం గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొని దాచారం స్కూల్లో పనిచేస్తున్న ఏం.డి.కుదషియా జబీన్ మృతి చెందారు. అడ్డగూడూరు హైస్కూల్ లో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరవుటకు తన స్కూటీపై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మరణించినది. ఇట్టి విషయంపై తన భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అడ్డగూడూర్ సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు.

## ఫోకస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

### ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధికి కృషి: సతీష్



**కాప్రా, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మంగళవారం కమలానగర్ లయన్స్ క్లబ్ నందు నూతనంగా ఎన్నికైనటువంటి ఫోకస్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సతీశ్, ప్రధానకార్యదర్శి గా నరేష్, కోశాధికారిగా శివ నారాయణ, ఉపాధ్యక్షుడు గా రాజు సహాయ కార్యదర్శిగా కన్న, ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ లో ఉన్నటువంటి సభ్యులందరి అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లోని సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సంజీవ్, రమణ శ్రీ, ప్రకాష్, మదన్ కుమార్, మాధుసుధన్ రెడ్డి, రవికుమార్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, ఆర్ టి రమేష్,భానుచందర్, రాము గౌడ్, దశరథ్, హరి, రవి, సత్యం, మురళి, యాదిరెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, లోవేష్, యాకయ్య, గౌస్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తొలి మేయర్ వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అసోషియేషన్ అధ్యక్షులు భక్తిశ్వర్, కార్యదర్శి కళ్యాణ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ గౌరవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని, జక్క వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధికి కృషి చేసి, 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 25వ డివిజన్ లోని కాలనీల ప్రజలకు ఓటు వేసి గెలిపించి సేవ చేసే అదృష్టం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. నిరంతరం కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్, శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ ఇంట్లో బిఆర్ఎస్ నేతల సమావేశం





**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల శ్రేణులు, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొనేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై చొరవగా స్పందిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నామ సూచించారు. ఎంపీపీ, జడ్పీ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ,సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాక్బుల్, ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్,ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, రఘునాథ పాలెం మండలం, ఖమ్మం కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల చేయి దాటగానే మిర్చి ధరలకు రెక్కలు

- మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మిర్చి ధరను స్థిరీకరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించకపోవడం వల్లే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు పతనమై రైతులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయని తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నప్పుడు ఒక ధర రైతు చేయి దాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా రెక్కలు వస్తున్నాయని హేమంతరావు ప్రశ్నించారు.రైతు వద్ద ఉన్నప్పుడు లేని ధర రైతు చేయి మారగానే ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మిర్చి ధరకు సంబంధించి తక్షణం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, రైతులను విస్మరిస్తే పతనం తప్పదని హేమంతరావు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి ధర కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హేమంతరావు తెలిపారు.



నల్లకుంట డివిజన్ లోని గోల్నాక పరిసరాల్లో పాడైపోయిన స్ట్రీట్ లైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని డివిజన్ కార్పొరేటర్ వై.అమృత జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ మంగళవారం జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ శివకుమార్ నాయుడును కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. గోల్నాక వెంకటేశ్వర నగర్, భాగ్యనగర్, వినయ్ నగర్ తదితర బస్తీలలో వీధి దీపాలు వెలగడం లేదని, దీంతో అక్కడి ప్రజలు రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. పాడైపోయిన స్ట్రీట్ లైట్లకు వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేజే బాబు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఫిబ్రవరి 11 (నిఘాన్యూస్):*

## కూటమి అభ్యర్థి "ఆలపాటి" గెలుపు మండలికే వన్నె తెస్తుంది: ఆళ్ళ






**గన్నవరం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్.డి.ఎ.కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి, విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు శాసనమండలికే వన్నె తెస్తుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఎన్.డి.ఎ.కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎం.ఎల్.సి ఓటర్లుగా వున్న ఉపాధ్యాయులను ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు కలిసి కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు. అనంతరం గ్రామంలోని మహిళా పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్ళి కలిసి ఆలపాటికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, ఓటు వేసే విధానం కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అనుభవం, ఆలోచనా విధానం యువత, ఉపాధ్యాయులకు ఎంతగానో మేలు చేస్తుందని, అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుందని, ప్రజలకు మంచి సంక్షేమం అందుతుందని, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం దేశానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఆలపాటికి అత్యధిక మెజారిటీని అందించే దిశగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఓటు వేసే విధానాన్ని ప్రతి ఒక్క ఓటరుకు వివరించాలని అన్నారు. బాపులపాడు మండలంలో 2,600 ఓట్లు ఉన్నాయని వీటిలో 100 శాతం పోలింగ్ అయ్యేలాగా చేసి ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో పోలింగ్ బూత్ ఇన్చార్జ్ లు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, ఎస్.ఎం.సి చైర్మన్ నత్తా అబ్రహాం, టిడిపి బూత్ లెవెల్ ఏజంట్ లు కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, గ్రామ టిడిపి నాయకులు మందపాటి రాంబాబు, కొలుసు రాంబాబు, పుసులూరి సత్యప్రసాద్, ఆలపాటి రాంబాబు, మైనేని శ్రీనివాసరావు, నెరుసు తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ లో నాచారం వాసులకు ప్రమాదం

### ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, ఈటల చొరవతో నేడు హైదరాబాద్ కు రానున్న మృతదేహాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మధ్యప్రదేశ్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నాచారం వాసుల బంధువులను కలసి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు,బిజెపి రాష్ట్రం ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ చొరవతో కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర హెూం శాఖా సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ల సహాయ సహకారాలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ మరణించినవారి మృతదేహాలను బుధవారం వచ్చే విదంగా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్, జబల్పూర్ జిల్లా కలెక్టర్ లతో నిరంతరం మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వ్యక్తికీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని మృతదేహాలను వీలైనంత త్వరగా బందువులకు అందించాలని ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కోరినట్లు తెలిపారు.

## గోదావరి-కృష్ణా-పెన్నా.. నదుల అనుసంధానం ఓ గేమ్-ఛేంజర్



**విజయవాడ, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధాన పథకం అన్నదాతల జీవన ప్రమాణాలు పెరిగి వారికి ఆర్థిక భరోసా కల్పించే గేమ్ ఛేంజర్ ప్రాజెక్టు అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. మంగళవారం విజయవాడ, గాంధీనగర్ లోని ఐలాపురం హెూటల్లో కిసాన్ సేవా ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ బాధ్యులు అక్కినేని భవానీ ప్రసాద్ అధ్యక్షతన గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ, పశ్చిమ ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రాంతాలు తరచూ కరువు కాటకాలకు గురవుతున్నారని, ఈ గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు అమలుతో రాష్ట్ర నీటి పారుదల ముఖచిత్రం మారబోతోందని, దీని వలన 7.5లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుందని, వెలుగొండ, నాగార్జునసాగర్ కుడికాలువ, కండలేరు, సోమశిల ప్రాజెక్టుల క్రింద ప్రస్తుతం వున్న 22.50లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ జరుగుతుందని, 80లక్షల జనాభాకు త్రాగునీరు, 20టిఎంసిలు పారిశ్రామిక అవసరాలకు నీరు అందుతుందని వివరించారు. అట్లాగే ఈ ప్రాజెక్టు మొదటి దశలో గుంటూరు జిల్లా హరిశ్చంద్రాపురం దగ్గర 10టి.ఎం.సి.లతో వైకుంఠపురం బ్యారేజి అక్కడి నుండి పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ కుడి కాలువ దగ్గర 80వ కి.మీ. నకిరేకల్ దగ్గర ఎత్తిపోతల ద్వారా అనుసంధానం చేయటం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లా మెట్ట ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, దీనిని రైతులందరు స్వాగతించాల్సిన అవసరం వుందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 2014-2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, 2019-2024లో గత వైసిపి. ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖతో జరిపిన ప్రత్యుత్తరాలను పరిగణనలోనికి తీసుకుని కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ప్రధాన కార్యాలయాన్ని రైల్, రోడ్డు, విమాన కనెక్టివిటీ వుండి కృష్ణానది నడిబొడ్డున వున్న విజయవాడలోనే ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే శ్రీశైలం ఎగువ భాగాన పైన వున్న తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు వ్యతిరేకంగా సి.డబ్ల్యు.సి, ఎపెక్స్ కౌన్సిల్ నుంచి ఏ విధమైన అనుమతులు తీసుకోకుండా 105టి.ఎం.సి.లతో ప్రాజెక్టుల విస్తరణ, 150టి.ఎం.సి.లతో కొత్త ప్రాజెక్టులు చేపడుతుందని, ఇవి పూర్తయితే శ్రీశైలం దిగువ భాగాన నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల క్రింద వున్న 15 లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజి క్రింద వున్న 13లక్షల ఎకరాలు, ఎస్.ఆర్.బి.సి. క్రింద వున్న 2 లక్షల ఎకరాలు మొత్తం 30లక్షల ఎకరాలకు చుక్క నీరు రాదని ఆందోళన వ్యక్తం చేస్తూ దీనిని అందరూ కలిసి కట్టుగా నిరోధించాలని సమావేశంలో కోరారు.

## సంతానలేమి సమస్యతో దిగులు వద్దు

### సంతాన సాఫల్య వైద్యనిపుణులు డాక్టర్ శృతి



**తాండూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** సంతానలేమి సమస్యతో ఉన్న మహిళలు దిగులు చెందకుండా, నాణ్యత తో కూడిన ఆధునాతనమైన వైద్య సేవలు పొందుతూ జీవనశైలిని మార్చుకుంటే తప్పని సరిగా సంతాన ప్రాప్తి కలుగుతుందని సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్.శృతి బషీరాబాద్ మండల పరిధిలోని సంతానలేమి సమస్యలతో ఉన్న మహిళలకు భరోసా కల్పించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం సమీపంలో సంతాన సాఫల్యం పై ఐ.వి.ఎఫ్ ఎక్సెస్ ఫెర్టిలిటీ క్లినిక్ జూబ్లీహిల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాన సాఫల్య వైద్యనిపుణులు డాక్టర్ శృతి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి వంద మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి పూర్తి సహకారాలు అందించిన జయరామచారికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మిథున్, వైద్య శిబిరం ఆర్గనైజర్ ప్రవీణ్ కుమార్, స్టాఫ్ నర్స్ యమునా మహిళలు పాల్గొన్నారు.

## అందుబాటు ధరలో వైద్య సేవలు అందించండి

- ప్రైవేటు ఆసుపత్రులను ఆదేశించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకట రమణ



**వికారాబాద్, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలతో కూడుకుని ఉన్నది కావున, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పేద ప్రజలకు అందుబాటు ధరలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలకు సూచించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఈషా ప్రవేట్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రి కొనసాగుతుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రుసుము తక్కువ తీసుకుని నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వో డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో లూర్దు మాత వేడుకలు



**కారేపల్లి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో ఆర్సిఎం చర్చి ఫాదర్ వినయ్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 11వ తేదీన జరుపుకుంటున్న లూర్దు మాత పుణ్యక్షేత్రంలో ఘనంగా దేవుని ఆరాధించారు. లూర్దు మాత పుణ్యక్షేత్రానికి ప్రతి ఏటా పూర్వ వైభవం లూర్దు మాత పండుగ సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపన మహిమ కనపరిచారు. ఫాదర్ వినయ్ వ్యాఖ్య సంభోషణ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏసుక్రీస్తు ఆరాధిస్తున్నట్లు శాంతి, ప్రేమ, ప్రతి వ్యక్తిలో కనపరచాలని దేవుని రాక దగ్గర పడడంతో ప్రతి ఒక్కరూ దేవుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. దేవుని నమ్మిన యెడల విశ్వాసంతో పాప పరిహారం నుంచి విముక్తి లభిస్తుందని అన్నారు. లూర్తు మాత పుణ్యక్షేత్రం కలర్ పెయింటికీ సహకరించిన గుంజర అత్తయ్యకి, మీరు సంఘస్తులు అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేసిన నాగేశ్వరరావు విజయ దంపతులకు సంఘం తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ వినయ్, మ్యాథ్యూస్, శేఖర్, రత్తయ్య, నాగేశ్వరరావు, చిన్నప్ప, బసవరాజు, రాంబాబు, నాగభూషణం, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు భరోసాపై అవగాహన



**చింతూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** గుండె వ్యాధులపై ప్రజలకు మరియు ఆశ వర్కర్స్‌కి డా.సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్) అవగాహన కల్పించడం జరిగింది.గుండెకు సంబందించిన ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూపరింటెండెంట్ డా.ఎం.వి.కోటిరెడ్డి తెలిపారు. గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలు, అలాగే తక్షణమే అందించే వైద్య సేవలపై ఆయన రోగులకు, ప్రజలకు మరియు ఆశ వర్కర్స్ కి అవగాహన కల్పించారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్టెమి పేరుతో ప్రభుత్వ ఆసుపత్రు లలో గుండె నొప్పి వచ్చిన వారికి గంట వ్యవధి లో అందించే రూ. నలభై ఐదు వేల విలువైన ఇంజక్షన్ ను చింతూరు ఆసుపత్రిలో అందుబాటులో కి ఉంటుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ప్రతీ ఒక్కరూ మీ మీ గ్రామస్తులకు కూడ తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డా.సాయి కిషోర్ రెడ్డి (ఫిజిసియన్), డా.శశికళ (గైనకాలజిస్ట్) డా.శ్రీ.హర్ష (పెడియాట్రీషియన్) డా.స్పందన, కుమారి (హెడ్ నర్స్), ఆశ వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

### అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కాచిగూడ, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రేషన్ బియ్యాన్ని ఆక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ నెహ్రూ నగర్ ఖురేషి మసీద్ ప్రాంతానికి చెందిన ఫైజల్ (35) అనే వ్యక్తి గత కొంతకాలంగా రేషన్ బియ్యాన్ని సేకరించి ఆక్రమంగా ఒక జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు మంగళవారం నిందితుడు పైసలు అరెస్టు చేసి అతని వద్ద నుండి 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసును ఎస్ఐ నరేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం

### హాజరైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య





**బెల్లంకొండ, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా బోనాలు అమ్మవారికి సమర్పించారు. కోలాటాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.వేద పండితుల సమక్షంలో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య గ్రామ పెద్దలతో కలిసి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నిడమనూరి ప్రసాద్ రావు నిడమనూరి బ్రదర్స్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కె మస్తాన్, గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, కొర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, మండల బీసీల అధ్యక్షులు గుంజ గంగారావు గ్రామ పెద్దలు స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించే బాధ్యత నాదే

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**మోత్కూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోస్గి మండలంలో బిఆర్ఎస్ పార్టీ సోమవారం తలపెట్టిన రైతు మహాధర్నాకు 14 నియోజకవర్గాల నుండి జనాన్ని పోగేసిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దమ్ముంటే రాజీనామా చెయ్యాలని నేను పట్నం నరేందర్ రెడ్డిని 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తా అని అనడం జ్ఞానం ఉందో లేదో తెలివి తక్కువ కేటీఆర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.ఆయన ఈ సందర్భంగా మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీ ప్రభుత్వ హాయంలో ఆదివాసులు మా భూములు మాకు కావాలంటే బట్టలు ఉడదీసి పోలీసులతో కొట్టించిన మీరు దళితుల గురించి మాట్లాడుటం ఏందని,



దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ,బీసీ కులగనన చేసిన ప్రభుత్వాన్ని అభినందించక విమర్శించడమే అని, బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థులే లేరు కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారు అని అన్నారు. అనంతరం మోత్కూరు మున్సిపాలిటీ గురించి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అయిన తర్వాత 25 కోట్లతో మెయిన్ రోడ్డు సిసి రోడ్డు సగం పూర్తి చేయడం అయింది. మిగిలిన రోడ్డు పూర్తి చేస్తామని అన్నారు. మోత్కూరు మండలంలో ప్రతి వార్డు, సర్పంచి, ఎంపీటీసీ,జడ్పిటిసి లను గెలిపించుకునే బాధ్యత నాది అని అన్నారు. మన కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీని గౌరవిస్తే అందరికీ మంచిగా ఉంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి ఆవిలమల్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,గుండగోని రామచంద్రు, బద్దం నాగార్జున రెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కళలు మన సంస్కృతికి దర్పణాలు

### అలరించిన ఘంటసాల స్వరాభిషేకం వేడుకలు

**తిరుపతి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** కలలు కళాకారులు, మన సంస్కృతిలో బాగమని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్, చిత్తూరు జడ్పీ మాజీ సీఈవో భరత్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పీవీఎస్ రవికుమార్, నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ బి.వెంకటరమణలు పేర్కొన్నారు. పద్మశ్రీ ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సహాయకారంతో అమరావతి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘంటసాల స్వరాభిషేకం ఉత్సవాలు మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో వేడుకగా నిర్వహించారు.అమరావతి ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకలకు



అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం విభిన్న భాషలకు సంస్కృతులకు నిలయమన్నారు. మన సంస్కృతిని ప్రతిబింబింప చేసేది కళలు కళాకారులేనని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాషా సంస్కృతులను పరిరక్షించేందుకు దోహదం చేస్తున్నాయని వివరించారు. ఈ సందర్భంగా జానపద, నృత్యాలు కోలాటాలు భరతనాట్యం కూచిపూడి వంటి సాంస్కృతిక ప్రదర్శనలు



ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా అతిథులను,కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి శివాజీ, గ్రామ జ్యోతి మహిళా మండలి ప్రెసిడెంట్ పి.సరస్వతి, ప్రజాకవి ఘంటసాల శిష్యుడు సోము ఉమాపతి, కళాకారుడు కొండా రవి, నేస్తం ప్రెసిడెంట్ జోగరత్నం,రాజు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనం జీతాలు తీసుకునేది సమస్యలు తీర్చడానికే: కలెక్టర్

**ముదిగొండ, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** రైతుల సమస్యలు ఏమున్నా తక్షణమే పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు.ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడగగా రుణమాఫీ కాలేదని, బోనస్ కూడా పడలేదని కలెక్టర్ కు తెలియజేయగా వెంటనే కలెక్టర్ సంబంధించిన బ్యాంక్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి ఎందుకు రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా రైతులకు రుణమాఫీ అమలు చేయాలని అధికారులను, బ్యాంకు మేనేజర్లను ఆదేశించారు. ఏమైనా సాంకేతిక లోపాలు ఉంటే తక్షణమే వాటిన పరిష్కరించి రైతుల ఖాతాలో బోనస్ జమ అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని,మనకు జీతాలు ఇచ్చేది కూడా ప్రజల సమస్యలు తీర్చడానికేనని అన్నారు. అనంతరం వరి పొలాల్లో తిరిగి





చూసి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు మీకు అందుబాటులోనే ఉంటారని సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సునీత ఎలిజిబిట్, ఏవో వేణు యాదవ్, ఆర్.ఐ లు వహీదా, ప్రసన్నకుమార్, ఏఈఓ మౌనిక, కార్యదర్శి పావని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ ని కలిసి పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



*–చిలుకూరు ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):*

## బాగ్ అంబర్ పేట్ లో 8 మంది జూదగాళ్ల అరెస్ట్

**అంబర్ పేట, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం బాగ్ అంబర్ పేట్ రామకృష్ణ నగర్ లోని ఓ ఇంట్లో కొందరు గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ ఇంటి పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 28 వేల రూపాయలు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితులను అంబర్ పేట పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హామీలు అమలు చేయకుంటే.. ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారు



### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీల నేరవేర్చడం లో కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విఫలం చెందరని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం కంది మండలం చీమ్నపూర్ గ్రామంలో కట్ట మైసమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని కంది కింగ్స్ దాబా వద్ద ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాష్టంలో అర్థ రహిత అవగాహన లేని పాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొంసాగిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చెసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు హసనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పాలనపై ప్రజలు రాళ్ల వర్షం కురుపిస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చెసిన తరువాతే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్ళాలి. అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారన్నారు. తులం బంగారం సంగతి తెలుపాలన్నారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. హామీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభాకర్, మోహన్ రెడ్డి, మనోహర్ గౌడ్, తదుతరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడలు

### పోటీలలో పథకాలు సాధించిన ఐటీడీఏ చింతూరు, రంపచోడవరం వ్యాయామ ఉపాధ్యాయులు






**చింతూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** కాకినాడ డీఎస్ఏ క్రీడా మైదానంలో రాష్ట్ర పియిటీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 10 వరకు నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో ఐటీడీఏ చింతూరు, రంపచోడవరం వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ పథకాలు సాధించి ఉన్నారు చింతూరు ఐటిడిఏ నుంచి యస్.నాగిరెడ్డి షాట్ ఫుట్ లో సిల్వర్ మెడల్, యస్. వెంకటేష్ జావాలిన్ త్రో లో సిల్వర్ మెడల్,పి. లక్ష్మణ్ రావు 100 మీ. పరుగు పందెంలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్, కే. రమేష్ వాలీ బాల్ లో గోల్డ్ మెడల్, యస్. శ్రీను కబడ్డీ లో గోల్డ్ మెడల్, యస్. మురళీ, యస్. ప్రసాద్, రమేష్ బాబు,వెంకటేష్ ఫూట్ బాల్ లో బ్రాంజ్ మెడల్, కే.గంగా భవాని వాలీ బాల్ లో గోల్డ్ మెడల్ సాధించారు. రంపచోడవరం ఐటీడీఏ నుంచి కే.పోతు రాజు 800 మీటర్ల పరువు పందెంలో గోల్డ్ మెడల్, సీతమ్మ జవాలిన్ త్రో గోల్డ్ మెడల్, వాలీబాల్ లో గోల్డ్ మెడల్, నరసన్న దొర కబడ్డీలో గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని అధికారులు కే.సుజాత కూనవరం, రామ తులసి ఏ టి డబ్ల్యూ ఓ రంపచోడవరం, అల్లూరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు వి.కృష్ణారావు, నాయకులు చిన్న స్వామి రెడ్డి, తిరుపతిరావు, పోతురాజు, సుజన్ దొర, బొర్ర. రమేష్ అపక రమేష్,వెంకటేష్, డాక్టర్.కే.దుర్గారావు,బాబురావు అభినందించారు.

# మహిళా గ్రూపులకు 7.5 కోట్ల చెక్కుల పంపిణి



### ఇంటికో పారిశ్రామిక వేత్తను చేయడమే బాబు ధ్యేయం ఎమ్మెల్యే ఎన్ అమర్ నాథ్ రెడ్డి

పలమనేరు ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్): ఇది మహిళా సంక్షేమ ప్రభుత్వమని, తెలుగు దేశ ప్రభుత్వ హయాంలోనే మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న మహిళా సమాఖ్య భవనంలో మండలంలోని గ్రూపు సభ్యులకు మెగా రుణమేళా కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులకు రూ.7.5 కోట్ల చెక్కును ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు ఎన్టీఆర్ మహిళలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చారని, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా మరియు దీపంలాంటి గొప్ప పథకాలను తీసుకొచ్చారన్నారు. నాడు చంద్రబాబు



ఆలోచనతో పుట్టిన డ్వాక్రా గ్రూపులకు రుణాలనిచ్చేందుకు బ్యాంకులు నేడు క్యూ కడుతున్నాయని అందుకు మహిళలు బ్యాంకులకు కల్పించిన నమ్మకమే కారణమన్నారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిలో ఒక మహిళా పారిశ్రామికవేత్తను చూడాలనేదే బాబు ధ్యేయంగా పెట్టుకున్నారని ఆ దిశగా మహిళలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాదర్ భాషా, ఏపీఎం మొగిలీశ్వరయ్య, సీసీ లు హరి, విజయ కుమారి, గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు, మల్లీశ్వర్ రెడ్డి, వెంకట రత్నం,రామూర్తి నాయుడు, సెల్వ రాజ్, వెంకట ముని రెడ్డి, స్వతంత్ర బాబు, హరి, గిరి, శీనులతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు ఆదివాసులకు క్షమాపణలు చెప్పాలి

## ఐక్య ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల డిమాండ్



**చింతూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఏజెన్సీ అభివృద్ధికి 1/70చట్ట సవరణ పరిష్కారమని ఏజెన్సీ ఆదివాసి హక్కులను కించపరిచే విధంగా మాట్లాడిన అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా 48గంటల మన్యం బంద్ మొదటి రోజు జయప్రదంగా కొనసాగిందని రెండో రోజు ప్రజానీకం ఆదివాసి యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చింతూరు ఆదివాసి గిరిజన సంఘాలు పిలుపు 48గంటలు మన్యం బంద్‌లో మొదటి రోజు మంగళవారం చింతూరు సెంటర్లో వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు సంపూర్ణ బంద్ నిర్వహించడం మండల వ్యాప్తంగా చిడుమూరు, ఏడుగురాళ్లపల్లి, తుమ్మల, తులసిపాక, ఏ జి కోడేరు, మండల వ్యాప్తంగా సంపూర్ణ బంద్ జరిగింది. ఈ సందర్భంగా చింతూరు సెంటర్ నందు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు ఆదివాసి హక్కులను కాలరాయాలని కార్పొరేట్ సంస్థలకు గుప్త వ్యాపారులకు ఏజెన్సీలో భూములపై ఖనిజ సంపదపై హక్కులు కల్పించాలని కుతంత్రాలతో మాట్లాడడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.

ఏజెన్సీ అభివృద్ధికి 1/70చట్ట సవరణ పరిష్కారమని ఏజెన్సీ ఆదివాసి హక్కులను కించపరిచే విధంగా మాట్లాడిన అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా 48గంటల మన్యం బంద్ మొదటి రోజు జయప్రదంగా కొనసాగిందని రెండో రోజు ప్రజానీకం ఆదివాసి యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చింతూరు ఆదివాసి గిరిజన సంఘాలు పిలుపు 48 గంటల మన్యం బంద్ లో మొదటి రోజు మంగళవారం నాడు చింతూరు సెంటర్లో వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు సంపూర్ణ బంద్ నిర్వహించడం మండల వ్యాప్తంగా చిడుమూరు, ఏడుగురాళ్లపల్లి, తుమ్మల, తులసిపాక, ఏ జి కోడేరు, మండల వ్యాప్తంగా సంపూర్ణ బంద్ జరిగింది ఈ సందర్భంగా చింతూరు సెంటర్ నందు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న అయ్యన్న పాత్రుడు ఆదివాసి హక్కులను కాలరాయాలని కార్పొరేట్ సంస్థలకు గుప్త వ్యాపారులకు ఏజెన్సీలో భూములపై ఖనిజ సంపదపై హక్కులు కల్పించే లని కుతంత్రాలతో మాట్లాడడం సరైన విధానం కాదని ఆదివాసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఆదివాసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ హామీని అమలు చేయాలని ఈ ప్రాంతంలో ఉన్న పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ పరిహారం పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి జేఏసీ నాయకులు జల్లి నరేష్ మాట్లాడుతూ1/70 సవరణ శాసనసభ స్పీకర్ క్షమాపణలు చెప్పాలని రెండోవ రోజు జరగబోయే బందును యువత ఉద్యోగులు అత్యధికంగా పాల్గొనాలని చింతూరు కేంద్రంలో ఉన్న వ్యాపార ప్రభుత్వ సంస్థలు కార్యాలయాలు పాఠశాలలో అందరూ బందుకు సహకరించాలని జయప్రదం చేయాలని బంద్ విజయవంతం చేయడమే ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం అన్నారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాంతంలో ఉన్న ఐటీడీఏ ల ద్వారా ఆదివాసీల ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే చర్యలు చేపట్టవచ్చు అని 1/70 సవరణను ప్రస్తావించడం అంటే ఆదివాసీలకు అన్యాయం చేసేటటువంటి ఆలోచనని అన్నారు. రాబోయే రోజుల్లో ఆదివాసి లకు అన్యాయం చేసే చర్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పండా కృష్ణయ్య, బుగ్గ ముత్తయ్య, ఆదివాసి ఉపాధ్యాయ నాయకులు, సోడ్ నారాయణ జేఏసీ నాయకులు టి రవి, కాక సీతారామయ్య, గిరిజన సంఘం నాయకులు కురసం బ్రహ్మయ్య కారం నాగేష్, పాండు నాగర్జున్ పోడియం,లక్ష్మణ్, కారం సుబ్బారావు, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్య, సోడే రాఘవయ్య, రెడ్డి, సంపూర్ణ పరిహారం పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి జేఏసీ నాయకులు జల్లి నరేష్ మాట్లాడుతూ1/70 సవరణ శాసనసభ స్పీకర్ క్షమాపణలు చెప్పాలని రెండోవ రోజు జరగబోయే బందును యువత ఉద్యోగులు అత్యధికంగా పాల్గొనాలని చింతూరు కేంద్రంలో ఉన్న వ్యాపార ప్రభుత్వ సంస్థలు కార్యాలయాలు పాఠశాలలో అందరూ బందుకు సహకరించాలని జయప్రదం చేయాలని బంద్ విజయవంతం చేయడమే ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం అన్నారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాంతంలో ఉన్న ఐటీడీఏ ల ద్వారా ఆదివాసీల ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే చర్యలు చేపట్టవచ్చు అని 1/70 సవరణను ప్రస్తావించడం అంటే ఆదివాసీలకు అన్యాయం చేసేటటువంటి ఆలోచనని అన్నారు. రాబోయే రోజుల్లో ఆదివాసిలకు అన్యాయం చేసే చర్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పండా కృష్ణయ్య, బుగ్గ ముత్తయ్య, ఆదివాసి ఉపాధ్యాయ నాయకులు, సోడ్ నారాయణ జేఏసీ నాయకులు టి రవి, కాక సీతారామయ్య, గిరిజన సంఘం నాయకులు కురసం బ్రహ్మయ్య కారం నాగేష్, పాండు నాగర్జున్ పోడియం,లక్ష్మణ్, కారం సుబ్బారావు, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్య, సోడే రాఘవయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వీఐపీల భద్రతకు చర్యలు

### బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు

**అమరావతి, ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హెూం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు : ప్రతిపాటి పుల్లారావు

**అమరావతి, ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్టం గత ఐదేళ్ల చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# రెడ్ బుక్ అక్రమ కేసులపై గవర్నర్‌కు ఫిర్యాదు

### గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** గన్నవరం టిడిపి ఆఫీస్ పై దాడి కేసులో అక్రమంగా పెట్టిన రెడ్డ్ బుక్ కుట్ర దారులపై చర్యలు తీసుకోని సత్యవర్ధన్ కు రక్షణ కల్పించాలని రాష్ట్ర గవర్నర్ కు లేఖ పంపుతున్నట్లు గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఘటన అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్డ్ బుక్ ఆదేశాల ప్రకారం కుట్రతో ఒక దళిత టిడిపి ఆఫీస్ ఉద్యోగి సత్యవర్ధన్ ను పోలీస్ లు భయపెట్టి అతను అక్కడ లేఖ పోయిన సాక్షి సంతకంమే అని పెట్టించుకొని, తానే పిర్యాదు దారుడు అని ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఇది గ్రహించిన సత్య వర్ధన్ సోమవారం నాడు విజయవాడ సిబిఐ జ్యూడిషియల్ కోర్టులో న్యాయమూర్తికి ఈ ఘటనతో తనకు సంబంధం లేదని అఫిడవిట్ అందజేశారు. ఈ అక్రమ కేసులకు కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గవర్నర్ కు లేఖ పంపినట్లు తెలిపారు.

ఈ అక్రమ కేసువలన అన్యాయంగా వైసిపి నాయకులను, కార్యకర్తలను మరి కొందరిని ఇప్పటికే అరెస్టు చేసి నెలల తరబడి జైలులో నిర్భంధించారని అన్నారు. మొదట 44 మందితో కట్టిన కేసు కక్షతో మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్‌ని 71వ ముద్దాయిగా ఇరికించి ఇంకా పేర్లు ఉన్నాయని మరో 94మంది దాకా చేర్చినట్లు సమాచారం అందిందని అన్నారు. ఈ అక్రమ నిర్భందంతో కొందరు కూటమి నాయుకులు శునకానందం పొందవచ్చేమో కానీ అది శాశ్వతం కాదని, మీకు వడ్డీతో సహా ముడుతుందని ఆమే హెచ్చరించారు. ప్రజలకు అబద్ధపు వాగ్దానాలు చెప్పి అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయకుండా రెడ్ బుక్ పరిపాలన చేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తల మీద దాడులు, దౌర్జన్యాలు, అరెస్టులు, జైలుకు పంపటానికే 8 నెలలు పట్టింది. త్వరలోనే ప్రజలు విద్యుత్, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్, ధరలు పేరుగుదల, ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై తిరుగుబాటు చేయటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రెడ్డ్ బుక్ పేరుతో చేసే అన్యాయాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ భాదితులకు అండగా నిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా కార్యదర్శి సురెడ్డి శ్రీమణి, పద్మ, నాగమణి, మెరిమ్మ, వైష్ణవి, రజిని, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

### మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కీలక కామెంట్స్

**హైదరాబాద్,ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# మాస్టర్‌ప్లాన్‌ను రైతులకనుగుణంగా మార్చాలి

### మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పునఃసమీక్షించి రైతులకు అనుగుణంగా జోన్లను నిర్ణయించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 11సంవత్సరాలుగా జోన్ మార్పులకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లోని 70 మండలాలు, 24 మున్సిపాలిటీలు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, దాదాపు 7 వందల గ్రామాలున్నాయన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భూములను పలు రకాలైన జోన్లుగా విభజించారన్నారు. దీని కారణంగా రైతులు తమ భూముల్లో సొంత ఇళ్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ గ్రోత్ కారిడార్‌లో భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు తమ భూమి తమకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ ప్లాన్ తక్షణమే మార్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శిం దుండిగల్ విఘ్నేశ్వర్, మండల మాజీ అధ్యక్షుడు గోనే మల్లారెడ్డిలు ఉన్నారు.

# రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం : మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

**సిద్ధిపేట,ఫిబ్రవరి11(నిఘా న్యూస్):** రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి,అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు.

# సకల జనుల శ్రేయస్సే కూటమి ధ్యేయం

- మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్‌కు వేయాలని విజ్ఞప్తి
- టీడీపీ మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి



**చింతూరు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** అల్లూరి సీతామరాజు జిల్లా చింతూరు మండలం ఎడుగుళ్లపల్లి గ్రామ పంచాయతీ బొడ్డుగూడెం గ్రామం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటికి ఇంటికి ప్రచారం భాగంలో ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ సకల జనుల శ్రేయస్సు కోరే ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాల్సిందిగా పట్టభద్రులను కోరమైనది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగ కల్పన ధ్యేయంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ సీడ్ ఏపీ ద్వారా శిక్షణ,6100కానిస్టేబుల్ నియామక ప్రక్రియ కూటమి విజయాలుగా కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు గత ప్రభుత్వం ఉద్యోగులు పెట్టిన 519కోట్ల జిపిఎస్ బకాయిలు విడుదల చేసింది, సిఎస్ఎస్ స్కీంకు 627కోట్లు రూపాయలు విడుదల చేసింది,పోలీసులకు ఒక ఇన్స్టాల్మెంట్ సరెండర్ లీవులకు మొత్తం 214 విడుదల చేసింది. విద్య రంగంలో అల్లకల్లోలం సృష్టించిన జీవో 117ను రద్దు చేసింది, ఉపాధ్యాయులపై మొబైల్ యాప్ భారం తగ్గించింది. 3,500 ఖాళీల అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులకు భర్తీకి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ,టీచర్లు బాత్రూంలో ఫోటోలు తీయాలనే నాటి జగన్ ప్రభుత్వ ఆదేశాలను రద్దు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు ఒకటవ తేదీనే జీతం అందేలా చర్యలు, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 3619 కాంట్రాక్ట్ లెక్చరర్ సేవల పునరుద్ధరణ ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులకు తెలుగుదేశం కుటుంబం 8 నెలలు పూర్తి చేసిందని రాబోయే రోజుల్లో పట్టభద్రులకు నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయలకు మరన్ని ప్రయోజన కార్యక్రమాలు అభివృద్ధి జరగాలంటే ఫిబ్రవరి 27వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరా బత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులును కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి శీలం తమ్మయ్య ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ శ్యామల వినోద్ సయ్యద్ ఆసిఫ్, కట్టా శంకర్, జోగయ్య, వెంకయ్య, చిట్టిబాబు తునికి సత్యం, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పక్కన పెట్టిన గత ప్రభుత్వం

- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ
- వివరాలు అందజేసిన కేంద్రమంత్రి పెమ్మసాని



**ఖమ్మం, ఫిబ్రవరి11 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ (పీఎంఏవై -జీ )పై కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలు ఏమిటని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు.గత మూడేళ్లలో కేటాయించిన నిధుల వివరాలను అడిగారు. దీనికి కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ (పీఎంఏవై -జీ) పథకం ద్వారా 2016 -17, - 18 ఆర్థిక సంవత్సరాల్లో 70,674 గృహాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు తొలి విడతలో రూ.190.79కోట్లను కేటాయించినట్లు చెప్పారు.గత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదని, దీంతో ఆ ప్రభుత్వానికి నిధుల కేటాయింపు నిలిపివేసినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం 2018-19 వరకు సర్వేను కూడా నిర్వహించలేనందునఅర్హులైన కుటుంబాలను గుర్తించలేక పోయారని చెప్పారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో పీఎంఏవై -జీ అమలుకు సముఖత వ్యక్తం చేసిందని తెలిపారు. అందుకే అర్హులైన పేదలకు లబ్ధి కలిగేలా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం ఉంటుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి వివరించారు

## మధ్యప్రదేశ్‌లో ప్రమాదం... నాచారంకు చెందిన ఏడుగురి మృతి

**కుంభమేళా నుండి తిరిగి వస్తుండగా ప్రమాదం**
**మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ వద్ద**
**మినీ వ్యాన్ ను ఢీ కొట్టిన లారీ**
**ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి**

**నాచారం, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** మహాకుంభ మేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదంలో నాచారంకి చెందిన ఏడుగురు మృతి చెందడం పట్ల మల్కాజ్గిరి ఎంపీ ఈటల, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం ప్రకటించారు. మృతులను త్వరగా హైదరాబాద్ తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు నేతలకు విజ్ఞప్తి చేశారు. కాగా ఎన్.హెచ్-30పై మధ్యప్రదేశ్లోని జబల్‌పూర్ జిల్లా సిహోరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరికొందరికి గాయాలైనట్లు తెలిసిందని ఆయన అన్నారు.వీరి మృతి పట్ల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని కోరారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ని కోరారు.

## శ్రీశైల క్షేత్రానికి కాలి నడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు





- అటవీ మార్గంలో గుర్తించిన 12ప్రదేశాల్లో మౌలిక వసతులు
- కాలినడక మార్గాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి

**శ్రీశైలం, ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె.శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందిని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

## పదవ తరగతి బాలికలకు రాత్రి తరగతులు

**ప్రారంభించిన ఎంఈఓ సత్యనారాయణ**



**పెదపూడి, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ డీ కే ఆర్ బాలిక ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి పదవ తరగతి పదవ తరగతి విద్యార్థినులు రాత్రి పూట చదువుకోవడం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పెదపూడి మండల విద్యాశాఖాధికారి సి.వి.వి. సత్యనారాయణ ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో పేద విద్యార్థినిలు చదువుతున్నారని, వారి ఇంటి వద్ద ప్రశాంతంగా చదువుకొనే పరిస్థితులు లేవని, విద్యార్థినిలకు సందేహాలు వస్తే ఇబ్బంది పడుతున్నారని అందుకే పాఠశాల ఆవరణలో విద్యార్థినిలను చదివించే ఏర్పాటు చేయాలన్న తల్లిదండ్రులు కోరిక మేరకు రాత్రి పూట చదివించే విధముగా ఏర్పాటు చేశామని తెలియజేసారు. ఇందుకు సహకరించి రాత్రిపూటవిద్యార్థినిలను చదివించే బాధ్యత పాఠశాల సైన్స్ టీచర్ డి.దుర్గాకళ తీసుకోవడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. అంతేకాకుండా ఈ పాఠశాలలో చదువు కున్న పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాము అనీ మధ్యాహ్న భోజనంలో ప్రతీ రోజు పెరుగును దాతల సహకారంతో ఏర్పాటు చేశామని పదవ తరగతి విద్యార్థులకు ప్రతీ రోజు సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేసామని ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకట రెడ్డి తెలియజేసారు. మండల విద్యాశాఖాధికారి సివివి సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలకు రాత్రిపూట చదివించే అవకాశం ఏర్పాటు చేయడం పెదపూడి మండలంలోనే మొదటి ప్రభుత్వ పాఠశాల ఇదే నని బహుశా జిల్లాలో కూడా గొల్లల మామిడాడ కాశీ రత్నం బాలిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలే మొదటి పాఠశాల అనీ, ఈ పాఠశాలను తనకు దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉన్నదని తెలియజేసారు.

## మేమే బాసులం డానులం అని... ప్రజలను బెదిరిస్తున్న ఎమ్మెల్యే

- కాంట్రాక్టర్లతో కమిషన్ల బేరం కుదరక నిలిచిన అభివృద్ధి పనులు
- గత ప్రభుత్వ బడ్జెట్ తోనే మోత్కూరులో అభివృద్ధి పనులు
- మోత్కూరు మాజీ మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి



**మోత్కూరు, ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో మండల పార్టీ అధ్యక్షుని నుండి మంత్రి వరకు పదవుల పందేరంలో పోటీ తప్పా ప్రజలకు చేసింది ఏమి లేదని మోత్కూరు మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆధిపత్య పోరులో గెలుపే వరిది అని తప్ప, ఆరుగ్యారెంటీల అమలు మరిచారన్నారు. దీనికి నిదర్శనమే మోత్కూర్‌లో జరుగుతున్న యదార్థ ఘటనలు అని అన్నారు. గతప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే గాదారి కిశోర్ కుమార్ తెచ్చిన నిధులతో పనులను చేస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప కొత్తగా చేసింది తెచ్చింది ఏమిలేదన్నారు. మీరు ఎన్నో కోట్లు తెచ్చి మోత్కూర్ మండలంలో అభివృద్ధి చేశాం అంటున్న ఎమ్మెల్యే ను మీరు తెచ్చినజ జివో కాపీలతో బహిరంగ చర్చకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలంలో కాంట్రాక్టర్ నుండి కమిషన్ తీసుకునే విషయంలో పనులు ఆగినమాట వాస్తవం కాదా అన్నారు.బి.ఆర్.స్ ప్రభుత్వంలో కెసిఆర్ అయిన ఎమ్మెల్యే అయిన ప్రజలే మా బాస్‌లు అంటే ఇప్పుడున్న వారేమో ప్రజలకు మేమె బాసులం, డానులం అని బెదిరిస్తున్నారు అన్నారు. ఎమ్మెల్యే వర్గం మంత్రిని తిట్టడం.మంత్రి వర్గం ఎమ్మెల్యేని తిట్టడం. ఇద్దరు కలిసి బిఆర్ఎస్‌ని కెసిఆర్,కెటిఆర్ లను తిట్టడం తప్ప ప్రజలకు చేస్తుంది శూన్యం అన్నారు.

## విశాఖ ఏజెన్సీ బంద్

**డిపోలకే పరిమితమైన బస్సులు**



**మన్యం జిల్లా, ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** ఏజెన్సీలో 1/70 చట్టంపై రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం బుధవారాల్లో ఏజెన్సీ బంద్ కు పిలుపునిచ్చారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆందోళన కారులు రోడ్డు ఎక్కారు. ఏజెన్సీలో బస్సులన్ని డిపోలకే పరిమితం అయ్యాయి.

## శ్రీ రాజయోగానంద గీతామందిర ద్వాదశ వార్షికోత్సవం



పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాంత మహాసభలు

**పత్తికొండ, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** అశాంతికి కారణం అజ్ఞానమని, ఆత్మ జ్ఞానమే మోక్ష కారకమని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ కరిబసవ రాజేంద్ర మహా స్వామీజీ ఉద్బోధించారు. పత్తికొండ మండలం, పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీరాజయోగానంద గీతామందిరం ద్వాదశ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాంత మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీలు ప్రవచిస్తూ ఈనాడు సమాజానికి ఎదురవుతున్న అనేక సవాళ్ళను అధిగమించాలంటే సనాతన ధర్మ వ్యాప్తియే మార్గమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం శ్రీ ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు ప్రణవానందగిరి స్వామి, ఉరవకొండ గవిమఠము పీఠాధిపతులు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, శంకరానందగిరి సేవాశ్రమము కొక్కెరచేడు గురు చరణానందగిరి మాతాజీ, శ్రీ కాశినాయన అన్నదాన, ఆశ్రమం నిత్యానంద భారతి స్వామి, చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానందగిరి స్వామి, రాయదుర్గం శ్రీ రాజవిద్యానందాశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి, విశాఖపట్నం అనాధీశ్వర పీఠాధిపతులు శ్రీ శివానంద మాతాజీ, శ్రీ చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద, ఉమామహేశ్వర పీఠం మఠాధిపతి మహేశ్వరానందగిరి స్వామి, తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసానంద స్వామి, కార్యదర్శి భీమలింగారెడ్డి, కోశాధికారి కారుమంచెప్ప, వెంకటేశ్వర్లు, హుల్తెన్న , శేఖర్, నాగరాజుతో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామీజీలను రెండు వాహనాలలో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు.



## పల్లి బఠాణాల్లా.. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు


- ఒకే ఇంటి నెంబర్ తో మూడు ఇండ్ల నిర్మాణాలు
- కబ్జాదారులకు సలహాదారులుగా మారిన అధికారులు





**ఇల్లందు, ఫిబ్రవరి 11 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 12వ వార్డ్ శ్రీ హరి హరి క్షేత్రం వెనక 609సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతూ అధికారులకు సవళ్లుగా నిలుస్తున్నాయని ఆదివాసి సంఘాలు ఆరోపించాయి. స్థానిక రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్న ఆలోచన లేకపోవడంతో ఓ బడా బాబు ఏకంగా ఒకే ఇంటి నెంబర్‌తో మూడు ఇల్లులు నిర్మాణాలు చేపట్టారంటూ పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను దోచి నిర్మాణాలు చెయ్యడంలో బడా బాబులు పెట్రేగి పోతున్నారు. అడిగేవారు. ఆపేవారు లేకపోవడంతో, దోచింది చాలక హద్దులు జరిపేస్తూ రాళ్లు పాతేస్తు గడ్డివాములు పెట్టేస్తున్నారంటూ తెలిపారు. ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకపోవడంతో బడా బాబులు కొందరు తప్పుడు పత్రాలతో అడ్డదారిలో ఇంటి నెంబర్‌లు పొందేస్తూ అక్రమ నిర్మాణాలకు పూనుకోవడంపై ఆగ్రహించిన సంఘాలు. చర్యలు చేపట్టడం మరిచిన అధికారులు ప్రభుత్వ స్థలాలకు రక్షకులా లేక భక్షకులా అంటూ ఆగ్రహించారు. ప్రభుత్వ భూములు మండలానికి చుట్టుపక్కల ఎన్ని ఉన్న ఏం లాభం ప్రభుత్వ భవనాలకు భూములు కరువయ్యాయంటూ పేర్కొన్నారు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లుగా నేటికీ కొన్ని పంచాయితీలలో పంచాయతీ భవనాలు.నర్సరీలు లేకపోవడం గమనర్హం. ప్రభుత్వ స్థలాలను గుర్తించి బోర్డులు ఏర్పాటు చెయ్యడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు అగోమ్య గోచరంగా మారిందన్నారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాల రోజు రోజుకు పెట్రేగుతుండటంతో రానున్న రోజుల్లో ప్రభుత్వ భవనాలకు ప్రైవేటు వ్యక్తుల నుండి కొనుగోలు చేసే పరిస్థితి నెలకుంటుందన్నారు. రెవిన్యూ మున్సిపల్ అధికారులు నేటికీ స్పందించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## తిరుపతమ్మ దేవాలయంలో.. కళ్యాణ మహోత్సవం



వైభవంగా మాలదారుల ఇరుముడి

**కారేపల్లి, ఫిబ్రవరి 11(నిఘా న్యూస్):** మండల పరిధిలోని భీక్యాతండా సమీపంలో గల తిరుపతమ్మ దేవాలయ ప్రాంగణంలో తిరుపతమ్మ-గోపయ్య కళ్యాణ మహోత్సవ వేడుకను ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ-హరిప దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ మాలాదారుల ఇరుముడి కార్యక్రమంను వైభవంగా ఏర్పాటు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్, బానోత్ హీరలాల్ నాయక్,గుగులోతు బీముడు, బానోతు రాములు తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com